TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 137 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, ఏప్రిల్ 17, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా

- హిందుత్వకు అనుకూలమన్న భరోసా
- రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి

2



## తొలిదశ పోలింగ్‌కు ఈసీ కసరత్తు

### 19న పలు రాష్ట్రాల్లో 102 స్థానాలకు పోలింగ్




న్యూఢిల్లీ,ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):

తొలిదశ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19వ తేదీ తొలి దశ పోలింగ్ జరగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు సీఈసీ సర్వం సిద్ధం చేస్తుంది. తొలిదశలో ముఖ్యంగా పెద్ద రాష్ట్రాలు...ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అసోంల్లో పోలింగ్ జరగనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌ల్లో సైతం ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. ఇక తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరుగబోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటిలో 8 స్థానాలు.. షహరాన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజనూర్, నగినా, మొరాదాబాద్, రామ్‌పూర్, పిల్‌బిత్ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. అలాగే పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 స్థానాలు ఉన్నాయి. వాటిలో ఈ దశలో 3.. కుచ్ బిహార్, జల్పాయిగురి, అలీపుర్‌దౌర్స్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగు తుండగా.. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాల్లోని 5 స్థానాలు.. రామ్‌టెక్, నాగ్‌పూర్, బందారా గోండియా, గడ్చిరౌలి, చిమూర్, చంద్రాపూర్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయాలో 2, మిజోరాంలో 1, నాగాలాండ్‌లో 1, సిక్కిం, త్రిపురలలో ఒక్కో లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనుంది. ఉత్తరాఖండ్‌లో 5 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరుగుతోంది. ఛత్తీస్‌గఢ్, జమ్ము, కశ్మీర్‌లో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో మొత్తం 534 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటికి ఏడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19 తేదీతో మొదలై.. ఏడో దశ లేదా చివరిదశ పోలింగ్ జూన్ 1వ తేదీతో ముగియనుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తవుతోంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుంది. దీంతో కేంద్రంలో ఏ పార్టీకి ఓటరు పట్టం కడతాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.



## భద్రాద్రిలో నేడు సీతారమ కళ్యాణం

- ముస్తాబైన మిథిలా స్టేడియం
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- భక్తుల రాకమేరకు సౌకర్యాల కల్పన

6




## రైతులను నమ్ముకున్న కెసిఆర్

- వారిని పరామర్శిస్తూ ఎన్నికల ప్రచారం
- బస్సుయాత్రకు శ్రీకారం చుట్టే యత్నం
- 18న బిఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం
- కెసిఆర్ షెడ్యూల్ ఖరారు చేయనున్న పార్టీ

2



## హనుమత్ జయంతిపై సందేహాలు



కొండగట్టు,ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):

హనుమజ్జయంతి చైత్రంలోనా, వైశాఖం లోనా.. ఎప్పడు చేసుకోవాలనే అనుమానం చాలామందిలో కలుగుతుంది. అలాంటి వారు ఈ కథనం చదివితే సందేహాన్ని నివృత్తి చేసుకోవచ్చు. పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం ఆంజనేయుడు వైశాఖ బహుళ దశమి, శనివారం జన్మించాడట. కనుక అదే రోజున హనుమజ్జయంతి చేసుకోవాలి. అయితే కొన్ని ఐతిహ్యాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు నికుంభుడు తదిరత రాక్షసులను సంహరించి హనుమంతుడు విజయం సాధించినట్లు కనిపిస్తుంది.ఈ కారణంగా ఈరోజు హనుమద్ విజయోత్సవం చేసుకునే సంప్రదాయం కొన్ని చోట్ల ఉంది. దీన్ని ఉత్తరాదిలో హనుమజ్జయంతిగా చేసుకుంటారని పండితులు సూచిస్తున్నారు. అలాగే చైత్ర పూర్ణిమ నాడు హనుమంతుని జయంతి జరుపుకుంటారు. చైత్ర పూర్ణిమ నుంచి 41 రోజుల పాటు ఆంజనేయునికి దీక్ష చేస్తారు. ఈ దీక్ష చివరి రోజున మళ్లీ హనుమజ్జయంతి చేసుకుంటారు.ఈ 41 రోజులు తెలుగు ప్రజలు ఆంజనేయునికి ఉత్సవాలను జరుపుతారు. వైశాఖ బహుళ దశమి నాడు దీక్షా విరమణ చేసి.. వైభవంగా పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున హనుమాన్ చాలీసా, హనుమద్దండకం ఇతర శ్లోకాలతో స్వామిని స్తుతిస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని అంటారు.

## పీలేరు ఎమ్మెల్యే ఒక రబ్బర్ స్టాంప్..

- ఇక్కడ మంత్రి పెద్దిరెడ్డిదే రాజ్యం
- పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన బాబు, జగన్
- పీలేరు సభలో విమర్శలు గుప్పించిన షర్మిల



తిరుపతి, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్) :

పీలేరు ఎమ్మెల్యే ఒక రబ్బర్ స్టాంప్.. ఇక్కడ పెద్దిరెడ్డిదే రాజ్యం. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిల కన్ను సన్నులో ఎమ్మెల్యే పని చేస్తాడు.. పెద్దిరెడ్డి ఏం చెప్తే..దాని ఎమ్మెల్యే అమలు చేస్తాడు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేకు ఎలాంటి స్వతంత్రత లేదన్నారు. అలాగే పెద్దిరెడ్డి నిరంకుశ రాజ్యం నడిపిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం. పీలేరు బహిరంగ సభలో షర్మిల మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి భారీగా అవినీతికీ పాల్పడారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. 10 ఏళ్లుగా బాబు, జగన్‌లు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని.. రాష్ట్ర హక్కుల కోసం ఎవరు పోరాడలేదని విమర్శించారు.




## చంద్రబాబుకు నాపై కోపం ఎక్కువ

2

- భీమవరం 'మేమంతా సిద్ధం' బహిరంగ సభలో సీఎం జగన్

పాఠకులకు, ప్రకటనకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామనవమి శుభాకాంక్షలు..
ఇట్లు : పీపుల్స్ మోటివేషన్ సీఈవో



ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

A.P. OPEN SCHOOL SOCIETY

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## రైతులను నమ్ముకున్న కెసిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ప్రచారం చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. రాష్ట్ర రైతాంగం వద్దకు వెళ్లి నేరుగా వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి, వారికి భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. భారత రాష్ట్రసమితి అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులకు కూడా డబ్బులివ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 18వ తేదీన తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరగనుంది. 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయబోతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు కేసీఆర్ బీ ఫారాలు అందజేయనున్నారు. ఎన్నికల ఖర్చు కోసం ఒక్కో అభ్యర్థికి రూ. 95 లక్షల చెక్‌లు ఇవ్వనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే తరహాలో ఎన్నికల ఖర్చును సమకూర్చారు. అనంతరం పార్టీ నేతలతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రస్తుతం ఏపీ సీఎం జగన్ కూడా బస్సు యాత్ర ద్వారా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి కీలకంగా మారాయి. మెరుగైన ఓట్లు, సీట్లు సాధించకపోతే బీఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించుకోవడానికి బీజేపీ రెడీగా ఉంది. బీఆర్ఎస్ పార్టీకి ఒకటి, రెండు సీట్లు కూడా రావని బీజేపీ, కాంగ్రెస్ నేతలు సవాళ్లు చేస్తున్నారు. పార్టీ నేతలు కూడా నమ్మకం కోల్పోయి వరుసగా గుడ్ బై చెబుతున్నారు. ఇలాంటి సమయం లో పార్టీ మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కేసీఆర్ సర్వశక్తులు ఒడ్డాల్సి ఉంది. ఇప్పటికే పార్టీని అనేక రకాల సమస్యలు చుట్టుముట్టాయి. కేసీఆర్ తుంటి గాయం కారణంగా ప్రచారం నిర్వహించడం కూడా సమస్యగా మారింది. అయినా బస్సు యాత్ర చేయాలని కేసీఆర్ ఓ నిర్ణయానికి వచ్చారు.మరోవైపు పార్టీ నేతలంతా తమ శక్తివంచన లేకుండా బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. హరీష్ రావు, కేటీఆర్ తో పాటు సీనియర్ నేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ సీట్లలో భారీ మెజార్టీ వచ్చిందని.. ఆయా స్థానాలతో పాటు కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి స్థానాలను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపోతే కేసీఆర్ కీలక అంశాలపై స్పందించడం లేదు. కాళేశ్వరం కుంగిపోవడం.. ఫోన్ ట్యాపింగ్ అంశాలపై తాను టీవీల్లో కూర్చుని ప్రజలకు అన్నీ చెబుతానన్నారు. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. కవిత అరెస్టుపైనా ఆయన స్పందించలేదు. వీటన్నింటిపై బస్సు యాత్రలో మాట్లాడతారన్న అభిప్రాయం వినిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత కాళేశ్వరం, అప్పులు, అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేపట్టింది. అయితే దీనిని కప్పిపుచ్చుకేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు చింతిస్తున్నారని అంటూ కెటిఆర్, హరీష్ రావు తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందనేది ప్రజల్లో ఉందని విమర్శలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ క్రమంలో కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న పరిస్థితి నెలకొందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ క్రమంలో పార్టీ ప్రతిష్టను కాపాడుకోవాలంటే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గగెలవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా అధినేత కేసీఆర్ ప్రచార సరళిని రూపొందించనున్నారు. ఇప్పటికే జరిపిన బహిరంగ సభలకు విపరీతమైన ప్రజా స్పందన వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. తెలంగాణ ప్రజలకు మరింత చేరుకావాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. కాంగ్రెస్ తెచ్చిన కరువుకు అల్లాడుతున్న రాష్ట్ర రైతాంగం వద్దకు వెళ్లి వారి కష్ట సుఖాలను తెలుసుకోవడానికి, వారికి భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు.

## ధాన్యం కొనుగోళ్లకు చురుకుగా ఏర్పాట్లు

- ప్రభుత్వ ప్రకటనతో ఊపిరిపీల్చుకున్న రైతులు
- జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ

**హైదరాబాద్, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పాటు, సిఎస్ సమీక్షించిన ఆదేశాల మేరకు అధికారులు రంగం సిద్దం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ ఉంచే వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందంటున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

# ధాన్యం సేకరణలో కూలీలదే కీలక పాత్ర

- ధాన్యం సేకరణకు అధికారుల కసరత్తు

**నిజామాబాద్, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. జిల్లాలో మొత్తం 450 నుంచి కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఈ ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంది. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలుకు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తామని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యాగులు, ఇతర ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

## కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా

- హిందుత్వకు అనుకూలమన్న భరోసా
- రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి



**న్యూఢిల్లీ, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూలవాదిగా సిద్దం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజలు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీకరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లింల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి. నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేకపోయాం... గతంలో పదేళ్ల ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మపరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లూగోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఉదాసీనతతో వ్యవహరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందూత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడమేనని చెప్పేవారు. సోనియా హాయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవించాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడుతున్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్ధాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్ధాంతిక దిగజారుడు తనంగానే చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంతర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనపడుతున్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్టానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్శణీయంగా తయారు చేశారు.

# చంద్రబాబుకు నాపై కోపం ఎక్కువ

- రాళ్లు వేయండి.. అంతమొందించండని పిలుపునిస్తున్నాడు
- కార్లు మార్చినట్లు దత్తపుత్రుడు భార్యలను మారుస్తున్నాడు
- ఇదేం అన్యాయం అని అడిగితే ఈ మధ్య బీపీ వస్తుంది
- ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా?
- అబద్దాలతో వస్తున్న కూటమి నేతలకు బుద్ధి చెప్పండి
- అభివృద్ధి చేస్తున్న నాకే ఓటేసి గెలిపించండి
- భీమవరం 'మేమంతా సిద్ధం' బహిరంగ సభలో సీఎం జగన్

**భీమవరం, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

ప్రతిపక్ష నాయకులపై సీఎం వైఎస్ జగన్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. కొంగ జపం చేస్తున్నావని చంద్రబాబును, పెళ్లిళ్ల వ్యవహారాన్ని పవన్‌కల్యాణ్ ను ప్రశ్నించినందుకు తనపై కోపాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. రాళ్లు వేయండి.. అంతం చేయండని పిలుపునిస్తున్నారని ఆరోపించారు. రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినేవనని దుయ్యబట్టారు. ఏపీలో అమల వుతున్న సంక్షేమ , రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తుందని ఆరోపించారు. పేదలకు మంచి చేయడం వల్ల ఓర్వలేక అన్ని పార్టీలు కలిసి ఒక్క జగన్ మీద దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 16వ రోజు మంగళవారం ఉమ్మడి పపశ్చిమ గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. భీమవరంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లపై నిప్పులు చెరిగారు. మోసాలు పొత్తులను నమ్ముకొని బాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఒక్క జగన్‌కు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఒక్కటయ్యాయన్నారు. వీళ్లందరూ నాపై బాణాలు ఎక్కుపెట్టారు. వారి బాణాలు తగిలేవి.. జగన్‌కా? సంక్షేమ పథకాలకా? అని సభకు హాజరైన అవేష జనవాహినిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంచి చేసే ఒక్కడి కోసం నిలుస్తారా..? మోసాల చేసేందుకు మూకుమ్మడిగా వచ్చే వాళ్లను ఆదరిస్తారా? నిర్ణయించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సీఎం జగన్.. ప్రశ్నిస్తే చంద్రబాబు, పవన్, పురంధేశ్వరిలకు బీపీ వస్తుందని సెటైర్లు వేశారు. చంద్రబాబుతోనే అభివృద్ధి అంటూ భజంత్రీల భజనపైనా విరుచుకుపడ్డారు. ఐదేండ్లలో లంచాలు, వివక్ష లేకుండా 2.72 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు పేదలకు మంచి చేసే పథకం ఏది అమలు చేయలేదని, సాధ్యం కాని హామీలు ఇస్తున్న వారిపై ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. సంక్షేమ, రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సాధ్యంకానీ హామీలతో బాబు మళ్లీ వస్తున్నాడని.. ఆయనకు ఓటేస్తే పథకాలన్నీ కూడా మునిగిపోతాయని అన్నారు. మీ బిడ్డ వైఎస్ జగన్‌ది పేదలపక్షమని.. తనకు ఓటేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమది పేదలపక్షం అని.. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలంటూ కోరారు. కూటమి నేతలకు ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయంటూ చెప్పారు. చంద్రబాబు కోపంతో శాపనార్థాలు పెడుతున్నారని.. తన పైన రాళ్లేయమని, అంతం చేయమని చెబుతున్నారంటూ పేర్కొన్నారు. ఓ వ్యక్తి నియోజకవర్గాలను మారుస్తున్నాడని.. అందరూ కలిసి తన ఒక్కడిపైనే దాడి చేస్తున్నారన్నారు.తనకు పేదల సైన్యం అండగా ఉందన్న జగన్.. 58 నెలలుగా నేరుగా లబ్దిదారుల ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మంచి చేయడం తమ ప్రోగ్రెస్ రిపోర్ట్ అని.. మోసాలు చేయడమే చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అంటూ సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు ఓవైపు చెరువులో కొంగలా చేపలను తింటూ.. మరోవైపు జపం చేస్తున్నట్లు నటిస్తున్నారని మండిపడ్డారు..సీఎం వైఎస్ జగన్. ఆ ప్రశ్న అడిగినందుకే తనపై చంద్రబాబుకు కోపం ఎక్కువయిందన్నారు. మోసాలు పొత్తులను నమ్ముకొని చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు దత్తపుత్రుడు..నియోజకవర్గాలను సైతం అలవోకగా మార్చేస్తున్నాడని ఆరోపించారు..జగన్. ఇదేం అన్యాయం అని దత్తపుత్రుడిని అడిగితే..ఆయనకు కూడా ఈ మధ్య బీపీ వస్తోందని సెటైర్లు వేశారు. ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా? అని ప్రశ్నించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై మరోసారి ఘాటుగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । ఏప్రిల్ । 17 । 2024


# చిప్పగిరి మండలంలో పర్యటించిన వీరభద్ర గౌడ్





**చిప్పగిరి/ ఆలూరు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**


మంగళవారం ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిప్పగిరి మండలం దేగులహాల్ గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామంలోకి వచ్చిన వీరభద్ర గౌడ్ కి టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి పెద్దఎత్తున సత్కరించారు.

**వైసీపీని వీడి 100 కుటుంబాలు టీడీపీలో చేరిక...**

ముఖ్యంగా వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో దేగులహాల్ గ్రామ వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ పోతన్న, కార్యదర్శి చంద్ర అలాగే గ్రామానికి చెందిన మహిళలు వైసీపీ కార్యకర్తలు వారి అనుచరులు దాదాపు 100 కుటుంబాలు హోలహర్వి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి వీరభద్ర గౌడ్ టీడీపీ కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు కరువ గంజె నాగరాజు అలాగే దేగులహాల్ గ్రామ, మండల మరియు ఆలూరు తాలూకా టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అలాగే నందమూరి, నారా అభిమానులు, బివిజి అభిమానులు అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కోడుమూరులో వైసీపీకి షాక్

- **టిడిపిలోకి చేరిన రేమట గ్రామ వైసీపీ కార్యకర్తలు**
- **టిడిపి నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి, కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు**





**కోడుమూరు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా కోడుమూరులో వైసీపీ పార్టీకి షాక్ తగిలింది. రేమట గ్రామంలోని బోయ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి కోడుమూరు సీనియర్ టిడిపి నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించి వైసిపి వీడి టిడిపిలోకి రావడం హర్షించదగ విషయమన్నారు.. గత ఎన్నికల్లో జగన్ విజయం కోసం తల్లి, చెల్లి ప్రచారాలు చేశారని అయితే ఈ ఎన్నికల్లో తన అన్న కు ఓటు వెయ్యొద్దని ప్రచారం చేస్తుండటం జగన్ అరాచక పాలనకు నిదర్శనమన్నారు.. సొంత కుటుంబాన్ని పరిపాలించలేని వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు..ఇక జగన్ పాలనలో రైతులకు సాగు నీరు ఇవ్వలేదన్న నాగరాజు.. పథకాలు, నవరత్నాల పేరు తో బటన్ నొక్కి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోపిడీ చేసాడని మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో రేమట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి : రైతు సంఘం సభ్యులు

**నందికొట్కూరు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**




నందికొట్కూరు పట్టణంలో త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని నీటి కొరత ప్రజల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని అన్ని వార్డులను పరిశీలించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం సభ్యులు సోమవారం డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ మల్యాల పంపు సెట్ దగ్గర మోటర్ రిపేర్ అయితే కొత్త మోటర్లు లేకపోవడం వల్ల అదే కాలిపోయిన మోటర్ రిపేర్ చేయించేంతవరకు నీళు వచ్చే పరిస్థితి లేదన్నారు. దీని వలన పట్టణంలోని వాల్మీకి నగర్, కుమ్మరిపేట ,వడ్డపేట, గాంధీనగర్, ఎస్ ఎస్ ఆర్ నగర్ లో ట్యాంకులు ఉన్న మోటర్ రిపేర్ కావడంతో నీళ్లు వచ్చే పరిస్థితి లేదన్నారు.తదనంతరం తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

## ప్రజల దాహార్తిని తీర్చిన ఆటో యూనియన్





**నెక్కొండ, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం రోజున నెక్కొండ మండల నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించారు, ముఖ్య అతిథిగా నెక్కొండ మండల తాహసిల్దార్ మరియు నెక్కొండ సీఐ, ఎస్ ఐ,చేతుల మీదిగా ప్రారంభించారు. సీఐ మాట్లాడుతు ఆటో యూనియన్ వారి గొప్ప ఆలోచనకి నా ప్రత్యేక అభినందనలు అంటూ ఆటో యూనియన్ అద్యక్షుడు సురేష్ నీ అభినందించాడు, స్థానిక తహశీల్దార్ మాట్లాడుతు ఆటో యూనియన్ కి మండల ప్రజల తరుపున ప్రత్యేక అభినందనలు అంటూ ఆటో యూనియన్ నీ అభినందించాడు.ఇట్టి కార్యక్రమంలో నెక్కొండ మండల నవత ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష్, నెక్కొండ టౌన్ ఆటో డ్రైవర్స్ శ్రీరంగం శ్రీనివాస్, బానోత్ బద్రు, రామచందర్, వాగ్య, పెండ్యాల రాజు, దీక్షకుంట్ల అధ్యక్షులు వడ్లకొండ శ్రీను, దేవేందర్, అశోక్, పనికిర ప్రభాకర్, దేవేందర్, అంతయ్య, చంద్రుగొండ ఆటో డ్రైవర్లు పొదిల సుభాష్, కుమార్, సురేష్, బొలుగోడు సురేష్, వెంకటేష్, సూరిపల్లి ఆటో డ్రైవర్లు, యాకాంబరం, కుమార్ మరియు పెద్దకార్పోల్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నెక్కొండలో వాహనాల తనిఖీ




**నెక్కొండ, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ ఎస్ఐ మహేందర్, ఫ్లయింగ్ స్కోడ్ అధికారి ఇరిగేషన్ ఏఈ రత్నాకర్, వారి సిబ్బందితో మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. స్థానిక పత్రిక విలేకర్ గన్ను కృష్ణ కారును మంగళవారం అధికారులు తనిఖీ చేశారు. వాహనదారులు తనిఖీకి సహకరించాలని ఎస్సై మహేందర్, రత్నాకర్ లు అన్నారు. ఎవరు ఎలాంటి బిల్లులు ఆధారాలు లేకుండా డబ్బును విలువైన వస్తువులను తరలించారదని ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు వ్యాపారవేత్తలు, సరైన కాగితాలతో అన్ని వివరాలతో అధికారులకు సహకరించాలని వారు అన్నారు.

## ప్రభుత్వ సర్వోజన ఆస్పత్రిలో మంచి నీటి కొరత వెంటనే తీర్చాలి

- **ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా చూడండి**



**నంద్యాల, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో నీటి సౌకర్యం లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి, యువజన, సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి నాయకులు వేణు మాధవరెడ్డి నంద్యాల ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నందాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పలు ప్రాంతాల నుంచి వేలా మంది పేద ప్రజలు చికిత్స కోసం వస్తుంటారు మౌలిక వసతులలో ఒకటైన తాగడానికి మరియు బాత్రూములకు నీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి నీటిని ఉచితంగా ఇవ్వాల్సిన మున్సిపల్ అధికారులు ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి వారు నెలకు 40 వేల నుంచి 50 వేల వరకు ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఉచితంగా ఇవ్వకుండా ఖర్చు పెడుతున్నారు. ఆ ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా పైపుల ద్వారా మున్సిపల్ అధికారులు వీటిని సరఫరా చేయాలని ప్రజాసంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము వెంటనే జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చొరవ తీసుకొని పేద రోగులకు నీటి తీవ్రత లేకుండా చూడాలని కోరుతున్నారు.

## సానుభూతి కోసం గులకరాయి డ్రామా




**నంద్యాల, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ రెడ్డి ప్రజలకు చెప్పుకోవడానికి ఒక మంచి పని చేయలేదని అనుభవరాహిత్యం, అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, నంద్యాల అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో ఒక పరిశ్రమ తేలేదని ఒక ప్రాజెక్టు పూర్తి చేయలేదని రాష్ట్ర పురోగతి సైతం బలి చేశారన్నారు. అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్ ను అగాధంలోకి నెట్టేశారని ఇప్పుడు జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం అవ్వడంతో కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. గొడ్డలి వేటు కోడి కత్తి డ్రామాలో అయిపోయాయి ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారన్నారు. రాత్రి 7 గంటల నుంచి కరెంటు తీసేయడం 8:10కి దాడి ఘటన అంటూ ప్రచారం చేయడం రాత్రి 11 గంటలకు కుటుంబ సమేతంగా ఆసుపత్రికి వెళ్లడం ఇదంతా మీ సానుభూతి నాటకాలు కాదా అని ప్రశ్నించారు ..?? ఘటన జరిగిన నాలుగవ నిమిషానికి క్యాట్ బాల్ ఉపయోగించారని సాక్షి బులుగు మీడియాకు జగన్ సోషల్ మీడియాకు ఎలా తెలుసు అని ప్రశ్నించారు ..?? డ్రామా జరిగినప్పుడు చుట్టూ ఉన్న వైసీపీ కార్యకర్తలు పోలీసులు మరి నిందితుడిని ఎందుకు పట్టుకోలేకపోయారని మీరే చేయించుకున్న కుట్ర కాబట్టి పట్టుకోలేదన్నారు. క్యాట్ బాల్ దాడి జరిగేసరికి ఎలా కనుబొమ్మపై తగులుతుంది ప్రజలు ఏమైనా అమాయకుల అని ప్రశ్నించారు.. సీఎం పర్యటనలో ఎందుకని 3 గంటలు కరెంటు కోత నిర్వహించారని సీఎం పర్యటన ప్రాంతానికి కరెంటు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు.... చీకట్లో జగన్ రోడ్ షోకు ఎలా అనుమతించారని ఇది ముందస్తు కుట్రలో భాగం కాదా అన్నారు యాత్రకు ప్రజాస్పందన కరువైందని బస్సు యాత్ర తుస్సు మన్నదని ప్రజా వ్యతిరేకత అర్థమయ్యే ఈ సానుభూతి నాటకం సాక్షి బులుగు మీడియా నందు ప్రచారం చేసుకుంటున్నారన్న మీ డ్రామాలను ప్రజలు నమ్మే రోజులు పోయాయని మీకు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## చరితమ్మకు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్న బిలకలగూడూరు గ్రామ ప్రజలు



**పాణ్యం, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో మరియు మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామం లో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, గ్రామాలలో అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థికి, సైకిల్ గుర్తుకు ఎమ్మెల్యే అభ్యర్థి మరియు ఎంపీ అభ్యర్థి కి రెండు ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని,చంద్రబాబు నీ ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని, అభ్యర్థిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ, బిజెపి మహిళా నాయకురాలు షబానా బేగం, మండల అధ్యక్షుడు దేశం సత్యనారాయణ రెడ్డి, బిలకలగూడూరు గ్రామ నాయకులు మైనారిటీ నాయకులు రఫీ,ప్రకాష్ రెడ్డి, ఖాలీల్, ఫరూఖ్, నజీర్,మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు పంట రామచంద్ర రెడ్డి, సీత రామి రెడ్డి,మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు మరియు టీడీపీ,బిజెపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి ఆలయానికి 150 కేజీల బియ్యం విరాళం

- రూ.70 వేలు విరాళం అందజేసిన పాశం లక్ష్మీ నరసయ్య, రామమోహన్
- అందరికీ శ్రీరాముడి అశీసులు కలగాలి...
- స్వామివారి ఆశీసులతో జనసేన కూటమి అధికారంలోకి రావాలి

**మైదుకూరు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీ రామ నవమి పండుగ సందర్భం గా మైదు కూరు నియోజకవర్గం దువ్వూరులోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో అన్న ప్రసాదంనకు 150 కేజీల బియ్యం మరియు శ్రీరామ స్వామి దేవాలయం లో అన్నప్రసాద వితరణ కు రూ.70 వేలు విరాళంగా అందించినట్లు జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య, రామమోహన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని శ్రీరామ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. ప్రతియేటా స్వామీ ఆలయానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. శ్రీరామా నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో శ్రీరాముడి ఆశీసులతో జనసేన, టీడిపి, బిజెపి కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## చిన్న ఉపాయాలతో పెద్ద ప్రమాదాలను అరికట్టవచ్చు



**పత్తికొండ, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

చిన్న ఉపాయాలతో పెద్ద ప్రమాదాలను సైతం నివారించవచ్చు అని పత్తికొండ అగ్నిమాపక శాఖ అధికారి ఏ. దినకర్ బాబు సూచించారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అంబేద్కర్ సర్కిల్, ఆదోని రోడ్డులోని అయ్యప్ప స్వామి కాంప్లెక్స్ వద్ద ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ వెంకటేశ్వర్ రెడ్డి అగ్నిమాపక సిబ్బంది షబ్బీర్ హుస్సేన్, రామకృష్ణ, లతీఫ్ తదితరులు ఉన్నారు.



# ఢీ అంటే ఢీ

- నాటకాల రాజు... నష్టాల పాలన...ఇక మనకొద్దు..!!
- కూటమి గెలుపు తోనే... పల్లె లు "పచ్చ" ధనం..!!
- మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు లూటీ...
- రాష్ట్ర అభివృద్ధి మన ప్రాంతం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి





**ప్యాపిలి, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

అదినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపుతాయని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు లూటీచేసాడని, రాష్ట్ర అభివృద్ధి, మన ప్రాంతం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారకార్యక్రమంలో కలచట్ల ప్రసాద్, బత్తుల రమేష్ రెడ్డి, ఎస్ సి కాలనీ వెంకటరాముడు, మహేంద్ర, తిమ్మ నాగేంద్ర ఆధ్వర్యంలో కలచట్ల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో స్థానిక టిడిపి నాయకులు తదితర మండల టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ టిడిపి నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలోఇంటింటికి వెళ్లి టిడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థిమాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని, టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తా మని ఆర్టీసీ బస్సులో మహి ళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, అంతేగాకుండా ప్రతి రైతుకు ఏడాదికి పెట్టుబడి ఖర్చు కింద రూ. 20వేల ఆర్థిక సహాయం అం దించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని, రాష్ట్రంలో వైసీపీ విధ్వంస పాలనను అంత మొందించాలని కోరారు. పారిశ్రామికంగా ఏపీ పూర్తిగా వెనకబడిందని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉందని, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకే రావడంలో జగన్ రెడ్డి ఘోరంగా విఫలమ య్యారని, మద్యపాన నిషేధం పేరుతో జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారని, కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళ సూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డి, జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలు వైసీపీ నాయకులు తరలించారని, మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే వైసీపీ నాయకుల ద్వారా మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారని, వైసీపీకి ఒక్కసారి ఓటు వేసి అన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోయారని, మరోసారి పొరపాటు చేయవద్దని, రాష్ట్ర అభివృద్ధి, మన ప్రాంతం అభివృద్ధికావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకే ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి చంద్రపల్లి నాగేశ్వరరావుయాదవ్, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు, జనసేన నాయకులు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కిష్టపాటి చంద్ర, కలచెట్ల సునీల్, విశ్వనాథ్ యాదవ్, బిజెపి నాయకులు మద్దిలేటి, దబ్బల రామాంజి, గుడిపాడు చిన్నగారెడ్డి,గుడిపాడు రామిరెడ్డి, శీలం భాస్కర్ నాయుడు,భీమన్న జయరాముడు, స్వామి రంగడు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నసంక్షేమ అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి





**ఆలూరు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం ముసానహల్లి కాత్రికి మరకట్టుగ్రామాల్లో బుసినే విరుపాక్షి కి అపూర్వ స్వాగతం చెప్పిన మండల వైఎస్ఆర్సీపీ నాయకులు సార్వత్రిక ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా బుసినే విరుపాక్షి ఆలూరు నియోజకవర్గం నాయకులు శ్రీ వైకుంఠం మల్లికార్జున చౌదరి మరియు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలతో కలసి ముసానహల్లి కాత్రికి మరకట్టు గ్రామాల్లో పర్యటించడం జరిగిందిముందుగా కాత్రికి గ్రామంలో వెలసిన శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో మరియు ముసానహల్లి గ్రామంలో వెలిసిన శ్రీ సోమప్పతాత స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. బుసినే విరుపాక్షి మాట్లాడుతూ అన్న ఇచ్చిన పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసి మీకు మంచి జరిగి ఉంటే నాకు అండగా నిలబడండి అని ధైర్యం ఉన్న నాయకుడు సిఎం జగన్ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఫ్యాను గుర్తు మీద ఓటు వేసి తనను గెలిపించండి అని ప్రజలను కోరిన విరుపాక్షి ఆశీర్వదించండి అండగా ఉంటానని నాకోసం 27 రోజులు కష్టపడండి ఈ ఆలూరు నియోజకవర్గం దశ దిశ మారుస్తానని మాటిస్తున్న ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సౌమ్యారెడ్డి, కమ్మరచేడు మల్లిఖార్జున రెడ్డి, చిప్పగిరి మండల అధ్యక్షుడు జూటూరు మారయ్య, అసెంబ్లీ జేసిఎస్ కో-ఆర్డినేటర్ ఓబులేసు, నాగప్ప, ఆలూరు మండల కన్వీనర్, చిన్న ఈరన్న, మండల కో కన్వీనర్ వీరేష్, ఆలూరు ఎంపీపీ రంగమ్మ, చిప్పగిరి లోకనాథ్, మొలగవల్లి రామాంజనేయులు, ముసాన హల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్, మరకట్టు యల్లప్ప, శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీరాములు, జేసిఎస్ కన్వీనర్, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, అన్ని గ్రామాల సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ మెంబర్లు, వార్డు మెంబర్లు, సింగల్ విండో చైర్మన్లు, వ్యవసాయ కమిటీ అడ్వైజర్లు, ప్రతి పదవిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సీపీ కుటుంబం పెద్ద ఎత్తున పాల్గొని మన ప్రియతమ నాయకుడు బుసినే విరుపాక్షి ఘన విజయం కోసం ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రాష్ట్రంలో కూటమి గెలుపు ఖాయం

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- బెస్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్

**కర్నూలు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**



రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆయన కార్యాలయంలో నిర్వహించిన కర్నూలు నియోజకవర్గ బెస్తల ఆత్మీయ సమావేశంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు దూరమయ్యాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక 217 జీవోను రద్దు చేస్తామన్నారు. బెస్తల సంక్షేమం, అభివృద్ధి కోసం మంచి విధానాలు అమలు చేస్తామని తెలిపారు. కర్నూల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అన్ని విధాలా మేలు చేస్తానని చెప్పారు. ప్రధానంగా త్రాగునీటి సమస్యను ఐదేళ్లలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకొని తాను రూపొందించిన 6 గ్యారెంటీలు ఐదేళ్లలో పూర్తిచేస్తానన్నారు. ప్రజలందరూ తప్పకుండా టిడిపికి ఓటు వేసి గెలిపించాలని టి.జి భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఆర్షద్, టిడిపి నాయకులు చేపల రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుభాష్ చంద్రబోస్, ఫిషరీస్ స్టేట్ మాజీ డైరెక్టర్ నవీన్ కుమార్, జగన్, ముని, విజయ్, అర్జున్, పవన్, రాము, అశోక్, భాస్కర్, మునెమ్మ, వెంకటేశ్వర్లు, మధు, నర్సప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. టిడిపిలోకి చేరికలు .. బెస్తల ఆత్మీయ సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ నగర అధ్యక్షులు కొతిమీర వెంకటేష్, వైసీపీ నేత జలగరి ఆనంద్‌లు వారి బృందాలతో కలిసి టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కష్టపడాలని వారితో చెప్పారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । ఏప్రిల్ । 17 । 2024



# సొంత ఊరికి రోడ్డు వేయని మీరు డోన్‌ను అభివృద్ధి చేస్తారా?




- ఎక్కడా సీటు లేదన్నాక డోన్ మీద ప్రేమ పొంగుకొచ్చిందా?
- మీ ఊరెక్కడ? మీ ప్రస్థానమెక్కడ? మీ ఓటెక్కడ?
- 15 ఏళ్లు ప్రజలను వదిలేసిన మీరెలా అండగా ఉంటారో ప్రజలకు చెప్పాలి
- డోన్ ఐదేళ్లలోనే మీరు గుర్తుపట్టనంత మారింది..ఊరు పేరు చెబితే ఒంటరిగా వెళ్లిరాగలరా?
- డోన్ నంద్యాల పార్లమెంట్ లో కలిసిందే మీరు ఎంపీగా ఉన్నప్పుడు కాదా?
- నాడు ఎంపీగా ఉండి డోన్ ను కలుపుతుంటే ఎందుకు ఆపలేదు?
- నేడు ఒక్కటైన మీ కుటుంబాలు నాడే కలిస్తే ఎన్ని ప్రాణాలు బతికేవి?
- ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యకర్తల త్యాగం..ఎంతో అమూల్యం
- ప్యాపిలిలో జరిగిన కార్యకర్తల 'ఆత్మీయ సమ్మేళనం'లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**ప్యాపిలి, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడినే గెలిపించాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన వెల్లడించారు. గత ఐదేళ్ల కాలంలో మనం ఎన్నుకున్న ప్రభుత్వం మనకు న్యాయం చేసిందా లేదా గత ప్రభుత్వాలతో బేరీజు వేసి చూసుకోవాలన్నారు. కుల, మత, ప్రాంత, పార్టీ, వర్గాలకు అతీతంగా ఆలోచించి మరీ ఓటేయలన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, విద్యాదీవెన, వసతి దీవెన, పింఛన్ పంపిణీ వంటి కార్యక్రమాలన్నీ పారదర్శకంగా అర్హులైన అందరికీ అందజేసిన ప్రభుత్వం మనదన్నారు.

**టీడీపీది అబద్ధాల ప్రభుత్వం..మనది పేద ప్రజల ప్రభుత్వం..**

మహాలక్ష్మి పథకం పేరుతో రూ.25 వేలిస్తామన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు నమ్మి గతంలో మహిళలు మోసపోయారన్నారు. గ్యాస్ సిలిండర్లు అందిస్తామని అబద్ధాలు చెప్పి గెలిచాక ఒక్క సిలిండర్ ఇచ్చిన పాపనపోలేదన్నారు. విద్యార్థులకు బస్ పాస్ లు ఇవ్వాలన్నా రాయితీలతో ఆర్టీసీ నష్టపోతుందని మనసులో మాట పుస్తకం ద్వారా తన మనసులో మాట చెప్పారన్నారు. గతంలో పింఛన్లు, డీ-పట్టాల దగ్గర నుంచి ఏ ప్రభుత్వ సేవ అందాలన్న జన్మభూమి కమిటీల ద్వారా వేల లంచాలు తీసుకున్న చరిత్ర టీడీపీది అన్నారు. ప్యాపిలి పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధ్యక్షతన మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం జరిగింది.

**నాడు ఎంపీగా ఉండి డోన్ ను కలుపుతుంటే ఎందుకు ఆపలేదు?**

డోన్ లో టీడీపీ అభ్యర్థికి అభివృద్ధి అంటే తెలియకుండా అభివృద్ధి చేస్తామని హామీలిస్తున్నారని మంత్రి బుగ్గన విమర్శించారు. ప్యాపిలిలో గ్రామగ్రామానికి ఇంటింటికి త్వరలోనే తాగునీరిస్తామన్నారు. ప్యాపిలిలోని చిట్టచివరి గ్రామాలకు కూడా మంచి రహదారులు నిర్మించామన్నారు. కేఈ, కోట్ల కుటుంబాలు కలవడమే విపక్షాల దృష్టిలో అభివృద్ధా అంటూ మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఊరూరా చిచ్చు పెట్టి, అమాయకులపై కేసులు పెట్టి, ఫ్యాక్షన్ తో రక్తపాతం సృష్టించి, మహిళలను ముండమోపులు చేయడమే వారు చేసే అభివృద్ధి అంటూ మంత్రి ధ్వజమెత్తారు. ఆపరేషన్ దుర్యోధన సినిమాలోలాగా డోన్ ను కర్నూలు జిల్లాలో కలుపుతామనడం అవగాహనరాహిత్యామన్నారు. 2009లో కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడే నంద్యాల పార్లమెంట్ లో డోన్ కలిపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాడు ఎంపీగా ఉండి ఏం చేయలేని మీరు ఇపుడు అధికారంలోకి వస్తే కర్నూలులో కలుపుతామనడం వల్ల ఉపయోగమేంటని ప్రశ్నించారు. 2009లో డోన్ ను నంద్యాల పార్లమెంట్ లోకలుపుతున్నప్పుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

**ఊహించనంత అభివృద్ధి చెందిన ప్యాపిలిలో మీరు ఒంటరిగా వెళ్లి రాగలరా?**

కేంద్ర రైల్వే మంత్రిగా కోచ్ ఫ్యాక్టరీ కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. అసలు కోట్ల ది ఏ ఊరో చెప్పాలన్నారు. ఆలూరా? ఆదోనా? కర్నూలా? కోడుమూరా? అని ప్రశ్నించారు. 1955లోనే స్వతంత్ర అభ్యర్థిగా తన తాత బీపీ శేషారెడ్డి నిలబడితే డోన్ ప్రజలు గెలిపించుకున్నారన్నారు. ప్యాపిలి ప్రజల కోసం విద్యాలయాలు, యువత కోసం ఇండోర్ స్టేడియం, ప్రజలకు తాగునీరు, ప్యాపిలి ప్రాంతానికి చెరువులు నింపి సాగునీరు అందించామన్నారు. నన్ను ఓడించడమే విపక్షనాయకుడి లక్ష్యమైతే ఇండోర్ గేమ్ లు ఆడుదాం రమ్మంటూ మంత్రి బుగ్గన ఛలోక్తి విసిరారు. అభివృద్ధి చేయడమే మీ లక్ష్యమైతే..మీకు అసలు ఆ ఉద్దేశముంటే మీ సొంత ఊరు లద్దగిరి ఎందుకు రోడ్డు వేయలేకపోయారో ప్రజలకు చెప్పాలని మంత్రి బుగ్గన అన్నారు. పొద్దున్నుంచి సాయంత్రం వరకూ మీ కుటుంబమంతా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది మా ప్రభుత్వం వేసిన రోడ్ల మీదేనన్నారు. ప్యాపిలిలో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో మంత్రి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గన అర్జున్ రెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, వ్యవసాయ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బోరెడ్డి రెడ్డి రాము, నేరేడుచర్ల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, సర్పంచ్ చోటి లక్ష్మీదేవి, బొర్రా బ్రదర్స్, మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, హుసేనాపురం సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, అలేబాద్ బాలయ్య, చిన్న సుంకయ్య, రాజా మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చంద్రన్న రాజ్యాన్ని కోరుకుంటున్నారు




- వచ్చే ఎన్నికల్లో అఖండ మెజారిటీ టిడిపికి విజయం ఖాయం
- 12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్ఎండి ఫిరోజ్, తులసి రెడ్డి, గాలి చంద్రశేఖర్

**నంద్యాల, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజలు చంద్రన్న రాజ్యాన్ని కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో టిడిపి కి విజయం ఖాయమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణలోని 12 వ వార్డులో టిడిపి వార్డు ఇంచార్జ్ గాలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సమస్యలు పెరిగి పోతూ ఉంటే ఈ వైసీపీ నాయకులు మాత్రం సమస్యలు పట్టినట్టు ఏం ఎరగనట్లు వహిస్తున్నారన్నారు. ప్రజలు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఛీ కొడుతున్నారన్నారు. నంద్యాలలో ఏ వార్డు తీసుకున్న నీళ్ల సమస్య, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, మౌలిక వసతుల సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా నంద్యాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. నంద్యాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఈ వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ ఎండాకాలంలో ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నంద్యాల ప్రజలకు ఏ విధంగా నీళ్లు అందిస్తుందో ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కాబట్టి ప్రజలందరూ వీటన్నిటిని గమనిస్తున్నారని ఐదు సంవత్సరాలు వీళ్ళకి అధికారం ఇచ్చిన నంద్యాలను పట్టించుకునే పాపాన పోలేదన్నారు. కాబట్టి ప్రజలు వీటన్నిటినీ గమనించి రాబోయే 2024 మే 13 న జరిగే ఎన్నికలలో స్థానికుడైన నంద్యాల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు ఎన్ఎండి ఫరూక్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకొని బైరెడ్డి శబరి గారిని ఎంపీగా గెలిపించుకొని నంద్యాల సమస్యలు పరిష్కరించుకునే విధంగా చేసుకోవాలన్నారు. ఎన్ఎండి ఫరూక్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నంద్యాల రూపు రేఖలను మారుస్తామని ప్రజల సమస్యలు తీరుస్తామని ఫిరోజ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోక్ష, కౌశిక్, యోగి, చైతన్య, రాజు, దిలీప్, వినయ్, రేవంత్, ఉదయ్, అఖిల్, మాన్విత్, తారకేస్, జమాల్, సొంటిరామయ్య, శ్రీహరి, అంజి జనసేన పార్టీ నాయకులు సుధాకర్, రవి, బొచ్చు శివశంకర్ మరియు టిడిపి, జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీని నమ్మితే ప్రజలకు మంచి భవిష్యత్: టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

- 1వ వార్డు పెద్ద మార్కెట్ లో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం




**కర్నూలు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**



తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలో 1వ వార్డు పెద్ద మార్కెట్ ప్రాంతంలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు కలిసి రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో కర్నూలులో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు సమస్యలు చెప్పి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించలేని నాయకులు ఇక అభివృద్ధి ఏం చేస్తారని ప్రశ్నించారు. యువత భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ ఐదేళ్లలో కరెంట్ బిల్లులు రెట్టింపు అయ్యాయని, గ్యాస్ ధరలు పెరిగాయని, నిత్యావసర సరుకుల ధరలు సైతం ఆకాశాన్ని అంటాయన్నారు. తమ పార్టీ అధికారంలో వచ్చాక ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అర్హులకు తప్పకుండా పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కర్నూలు బతకాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. బీజేపీతో పొత్తు ఉన్నందుకు ముస్లింలు ఎవరు ఆందోళన చెందవద్దని చెప్పారు. తనను నమ్ముకున్న ప్రజలందరిని ఇబ్బందుల్లేకుండా చూసుకుంటానని భరత్ హామీ ఇచ్చారు. మైనార్టీల రిజర్వేషన్లు తీసేస్తారని వైసీపీ నేతల దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఆరు గ్యారెంటీలు ఐదేళ్లలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకే వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఆర్షద్, కార్పొరేటర్ లతీఫ్, టీడీపీ నేతలు ఆనంద్, హామీద్, రమీజ్ బాషా, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, టిడిపి నేతలు, కలీమ్, బాలు, కిరణ్, సాయి, ఆయాత్ బి, ఆనంద్, అశోక్, వినేశ్, ఆనంద్, అరవింద్, యోగేష్, అబ్బాస్, బుజ్జి కార్తిక్, నరసింహ, ప్రేమ్, ప్రభాకర్, నవీన్, భరత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.


## వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టండి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి



**కర్నూలు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం త్రాగునీటి, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సరఫరా అమలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటికి ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరం ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్ నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జూన్ మాసం వరకు త్రాగు నీటి సరఫరాకు సంబంధించిన అనుమతితో విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి వేతనాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ సరఫరాకు సంబంధించి జిల్లాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా అని అన్ని జిల్లాల కలెక్టర్లను సిఎస్ అడిగి తెలుసుకున్నారు. త్రాగు నీటి అంశంపై జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరిస్తూ త్రాగు నీటికి సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. త్రాగు నీటి ఇబ్బంది ఉన్న ప్రదేశాలకు నీటి సరఫరా చేసేందుకు అనుమతులు ఉన్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం

- ముస్తాబైన మిథిలా స్టేడియం
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- భక్తుల రాకమేరకు సౌకర్యాల కల్పన




**భద్రాచలం, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీరామనవమికి భద్రాచలం ముస్తాబైంది. సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రామాలయం ఉత్తర ద్వారం వద్ద ఈ ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా మొదలయ్యింది. బుధవారం జరుగనున్న సీతారాముల కల్యాణం కోసం మిథిలా స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి కల్యాణాన్ని తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఏటా భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేసారు. ఆలయానికి రంగులు, విద్యుత్ వెలుగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ పంచవటిలో ఉన్న సీతారాములు, లక్ష్మణ, రావణాసురుడు విగ్రహాలకు రంగులు వేశారు. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరగనుంది. భద్రాచలం ప్రాంతానికి చెందిన రామాయణ గాథ ఎంతో విశిష్టమైంది. భద్రాచల రాముడిని భోగా రాముడని, దుమ్ముగూడెం రాముడిని ఆత్మ రాముడని, పర్ణశాల రాముడిని శ్లోక రాముడిగా రామాయణంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. అయితే పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతారాముల వారు 14 ఏళ్లు అజ్ఞాతవాసం చేశారనే ఉద్దేశంతో భక్తులు ఈ ప్రాంతాన్ని చూసేందుకు ఆసక్తి చూపుతారు. గోదావరి నదీ తీరాన పర్ణశాల వద్ద పంచవటి, నారచీరల ప్రాంతం పర్ణశాల చరిత్రకు సేజీవ సాక్షులుగా మిగిలాయి. ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రం సీతారాముల కల్యాణానికి ఎంతో సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం రామయ్యను దర్శించుకున్న ప్రతి భక్తుడు పర్ణశాల రామయ్యను దర్శించుకొని పరవశించిపోతుంటారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రసాద పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేసింది.శ్రీరామ నవమి రోజు సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు చలువ పందిళ్లు వేశారు. స్వామివారి కల్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటు చేశారు. ప్రతి సెక్టార్‌లో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు.

## ఒంటిమిట్టలో నవమి వేడుకలు

- ఉత్సవ శోభతో కళకళ

**కడప, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీరామచంద్రుడు సీతా, లక్ష్మణ సమేతంగా వెలసిన క్షేత్రమే కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయం.త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరాముడు ఇక్కడ నడిచినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. కలియుగంలో స్వామివారు శ్రీకోదండరామస్వామిగా తన భక్తులకు అభయమిస్తున్నారు. శ్రీరామునికి అనుంగు భక్తుడైన ఆంజనేయస్వామి విగ్రహం ఇక్కడ లేకపోవడం విశేషం. దీన్ని బట్టి చూస్తే ఆంజనేయుని రాకకు ముందే ఈ క్షేత్రంలో స్వామివారు విహరించినట్టు తెలుస్తోంది. వానరులలో బ్రహ్మజ్ఞాని జాంబవంతుడు. ఆయన ఎన్నో యుగాలను చూశారు. అనుభవశీలి, మేధావి, శ్రీరామచంద్రుని దర్శనం చేసుకున్న అనంతరం సీతారామ, లక్షణ విగ్రహాలను ప్రతిష్టించారు. కొద్దికాలానికి సంజీవరాయ మందిరంలో ఆంజనేయవిగ్రహాన్ని నెలకొల్పారు. కలియుగంలో ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో ఒంటెడు, మిట్టడు అనే సోదరులు ఈ దేవాలయాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది. వారిపేరుతోనే ఒంటిమిట్టగా ఈ గ్రామం ఖ్యాతిచెందింది. వీరి విగ్రహాలను కూడా ఆలయప్రాంగణంలో ఏర్పాటు చేశారు. చంద్రుని వెలుగుల్లో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఇక్కడ నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత. దీని వెనుక ఒక పురాణగాథవుంది. క్షీరసాగర మథనం తరువాత మహాలక్ష్మీదేవి అమ్మవారిని నారాయణుడు తన సతీమణిగా స్వీకరించాడు. పగలు జరిగే స్వామివారి వివాహాన్ని తాను చూడలేకపోతున్నానని ఆమె సోదరుడు చంద్రుడు స్వామివారికి విన్నవించగా ఒంటిమిట్టలో వెన్నెల వెలుగుల్లో తన కల్యాణాన్ని వీక్షించవచ్చని వరమిచ్చాడు. దాని ప్రకారమే రాత్రిళ్లు ఇక్కడ స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. రాష్ట్ర విభజన అనంతరం కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వహణ బాధ్యతలను కూడా తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అప్పగించారు. అలయ నిర్మాణం విజయనగర వాస్తుశైలిలో అద్భుతంగా నిర్మితమైవుంటుంది. మూడు గోపురాలు సుందరంగా వుంటాయి. ఆలయం లోపల స్తంభాలు, గోడలపై సజీవమైన చిత్రకళను వీక్షించవచ్చు. విఘ్నేశ్వరుడు నాట్యభంగిమ లో వుండి భక్తులకు ఆశీర్వచనం ఇస్తుంటాడు. 17వ శతాబ్దంలో ఈ ప్రాంతంలో పర్యటించిన ఫ్రెంచ్ యాత్రీకుడు టావెర్నియర్ ఆలయ గోపురం దేశంలోని పొడవైన గోపురాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆలయాన్ని అన్నమయ్య సందర్శించి అనేక సంకీర్తనలు రచించారు. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతనామాత్యులు ఆ గ్రంథాన్ని ఇక్కడే స్వామివారికి అంకితమిచ్చారు. అష్టదిగ్గజ కవుల్లో ఒకరైన రామభద్రకవి ఈ ప్రాంతానికి చెందినవాడేనని తెలుస్తోంది.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ డా జి.సృజన






**కర్నూలు, ఏప్రిల్ 16 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సాధారణ ఎన్నికల-2024 నిర్వహణ అపై అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు... క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు తేదీలపై ఎన్నికల కమిషన్ నుండి షెడ్యూల్ వస్తుందన్నారు..వచ్చిన వెంటనే ఆ సమాచారాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందచేయాలన్నారు..పోలింగ్ కేంద్రం లో వెబ్ క్యాస్టింగ్ ఎక్కడ ఏర్పాటు చేస్తే మొత్తం కనిపిస్తుందనే లొకేషన్ ని సెక్టోరియల్ అధికారులు ఐడెంటిఫై చేసి పెట్టుకోవాలన్నారు..ఈ మార్కింగ్ పనులు వారం రోజులలోపు పూర్తి చేయాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసే సమయంలో సెక్టరియల్ అధికారులు అక్కడే ఉండి మార్క్ చేసిన లొకేషన్ లోనే ఏర్పాటు చేయించే విధంగా చూసుకోవాలన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసిన తర్వాత సంబంధిత లైవ్ ఫీడ్ జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూమ్, కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేయనున్న ఎల్ఈడి స్క్రీన్లతో పాటు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు కూడా లైవ్ ఫీడ్ వెళ్ళాలని వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా సంబంధిత నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో కూడా ఒక వ్యక్తిని ఉంచి లైవ్ ఫీడ్ వస్తుందో లేదో ముందు రోజే చూసుకోవాలన్నారు. స్టాటిక్ సర్విలియన్స్ టీంలు 18 వ తేది నుండి యాక్టివ్ కానున్నాయని, రిటర్నింగ్ అధికారులు గుర్తించిన స్టాటిక్ సర్విలియన్స్ టీం లు ఉండే పాయింట్ లను ఇవ్వడం జరిగిందని, అక్కడ 18 వ తేది నుండి సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల్లో జరగనున్న ఈవీఎంల రా%శీ%డమైజేషన్ ప్రక్రియకు సంబంధించి వాహనంలో ఎంతమంది కూర్చొని ఉండాలనే సీటింగ్ కెపాసిటీతో పాటు ఎన్ని వాహనాలు కావాలనే వివరాలను ఏప్రిల్ 18వ తేది నాటికి ఇవ్వాలని కలెక్టర్ ఆర్వో లను ఆదేశించారు. పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజున పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేయనున్న స్నాక్స్, అల్పాహారం, భోజనాల మెనూ ఫైనలైజ్ చేయడం జరిగిందన్నారు. విద్యాశాఖ నుండి 243 మంది ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను ఏర్పాట్లను పర్యవేక్షణకు నియమించడం జరిగిందని,వీరికి ఒక్కొక్కరికి 4 పోలింగ్ లోకేషన్లను కేటాయించడం జరిగిందని, ఆ వివరాలను రిటర్నింగ్ అధికారులకు కూడా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.. కంట్రోల్ రూమ్ కి సంబంధించి పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియ మొదలైందా? మాక్ పోల్ నిర్వహించారా? మాక్ పోల్ డిలీట్ చేశారా? అనే వివరాలతో పాటు గంట గంటకు ఎంత పోలింగ్ నమోదయిందనే వివరాల నివేదికల తో పాటు ఎక్కడైనా విధ్వంసం జరిగినట్లయితే అందుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ తో కూడా సమన్వయం ఉండే విధంగా చూసుకోవాలని సిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో షేడ్, అవసరమున్న చోట బ్యారికేడింగ్ తో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో 12 చైర్లు, ఓటర్లకు త్రాగునీరు ఏర్పాటు చేయుటకు ఎంత ఖర్చు అవుతుందనే వివరాలను వారం రోజుల్లోపు పంపించాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి పోలింగ్ లోకేషన్ కు కనీసం ఒక వీల్ చైర్ ఇస్తారని, పోలింగ్ లొకేషన్ పరిధిలో ఎంతమంది పిడబ్ల్యూడి ఓటర్లు ఉన్నారు, ఎన్ని వీల్ చైర్లు అవసరమవుతాయనే వివరాలను తన దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే మ్యాపింగ్ చేసి పంపించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు తెలిపారు... పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులను త్వరితగతిన డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా మే 1వ తేదిన నియోజకవర్గాల వారీగా పిఓ, ఎపిఓ లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. కార్యక్రమంలో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ మధుసూదన్ రావు, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, డిటిసి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం

- ఊరూరా ఏటా కళ్యాణోత్సవాలు

**భద్రాచలం, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామతీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంతమంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విధితో నిర్వహించుకోడానికి ముందుగా సీతారామ లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలను కానీ పటాన్ని కానీ పెట్టి పూజ చేయాలి. కొంతమంది హనుమత్ సమేతుడుగా సీతామాతతో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని పూజిస్తుంటారు. పూజా ప్రదేశంలో పసుపు రాసిన పీట వేసి దాని మీద ముగ్గుదిద్ది, కుంకుమతో అలంకరించి ఆ పీట మధ్య భాగంలో చందనంతో అష్టదళ పద్మాన్ని వేయాలి. దానిమీద ఒక నూతన వస్త్రాన్ని పరిచి ఆ వస్త్రం మీద బియ్యం నలుచదరంగా ఉండేలాగా అంగుళం మందంలో పోయాలి. ఆ బియ్యం మధ్యలో ఒక కలశాన్ని పెట్టి దాని మీద కొబ్బరికాయను, ఆ కొబ్బరికాయకు ఎర్రటి వస్త్రాన్ని కిరీటంలో అమర్చాలి. కలశానికి పసుపు, కుంకుమ, చందనంతో చుట్టూ పెట్టి అలంకరించాలి. ఆ కలశంలో మామిడి ఆకులు వేయాలి. కలశానికి గంధంతోనూ, పూలు, అక్షతలతోనూ పూజ చేసి కలశం చుట్టూ అష్టదిక్పాలకులను, నవగ్రహాలను, అధిదేవత, ప్రత్యధి దేవత సహితంగా ఆవాహన చేసి మండపారాధన చేయాలి. ఈ పూజా మండపం అందంగా అలంకారంగా ఉండేందుకు ఎవరికి వారు తమ శక్తిని అనుసరించి అరటి పిలకలు, మామిడాకులు, లేత చెరకుగడలు అలంకరిస్తుంటారు. పూజా సమయంలో రామ అష్టోత్తర శతనామావళి, సీతా అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి చదువుతూ తులసీ, మారేడు, తమలపాకులతో పూజ చేయాలి. తులసీతో శ్రీరాముడిని, మారేడుతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుడిని పూజించడం శ్రేయస్కరం. శ్రీసూక్తం, పురుషసూక్తం, విష్ణు సహస్రనామాలు పఠించాలి. నైవేద్యంగా చక్కెర పొంగలి, పానకం, వడపప్పు, మామిడిపళ్లు పెట్టి ఆనంద కర్పూర నీరాజనాన్ని సమర్పించాలి.



# సత్యమే రామాయణ విశిష్ఠత

**తిరుమల, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందుకొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంప దలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వరూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్యసంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహ ర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు కనిపించింది. ఆ విశేషాలన్నిటినీ రామచంద్రప్రభువు రాజ్యమేలే రోజుల్లోనే ఆ మహర్షి చక్కగా శ్లోకబద్ధం చేశాడు. అంతేకాదు ఆ శ్రీరామచంద్రుడి కుమారులైన కుశల వులిద్దరికీ ఆ శ్లోకాలన్నీ కంఠస్థం అయ్యేలా చెప్పాడు. దానితోపాటుగా ఆ సోదరుల చేతనే రాబోయే సంఘటనలతో సహా ఆ వృత్తాంతాన్నంతా పాడించాడు కూడా. కుశలవులు రామాయణాన్ని గానం చేసింది ఏ మారుమూల ప్రదేశంలోనో, రాముడి విషయాలు తెలి యని ఏ ఒకరిద్దరి దగ్గరో కాదు సాక్షాత్తూ శ్రీరామచంద్రప్రభువు నిండు కొలువు తీరి ఉన్న ప్పుడే. దానంతటినీ రాముడు చక్కగా విన్నాడు. ఎవరైనా ఓ వ్యక్తి తనకు సంబంధించిన విషయాలను తన ఎదుట ఇతరులు వివరించి చెబుతున్నప్పుడు ఆ విషయాలు తనకు సంబంధించినవి కాకపోతే వాటిని ఖండిస్తాడు. కుశలవులు గానం చేసిన తన చరితం ఆసాంతం రాముడు విన్నాడు. వాటిలో ఏవైనా అసత్యాలు, కల్పనలు ఉంటే సత్యవాక్యపాలకుడైన రాముడు కచ్చితంగా ఆనాడు వాటిని ఖండించి ఉండేవాడు. రాముడే కాదు రాముడితోపాటు ఆ నిండుసభలో ఇంకా ఎందరెందరో ప్రముఖులు, రాముడి విషయాలన్నీ తెలిసినవారు కూడా ఉన్నారు. వారు కూడా కుశలవులు గానం చేసిన విషయాలలో దోషాలున్నాయని, అసత్యాలు ఉన్నాయని, కల్పనలు ఉన్నాయని అనలేదు. ఇదే రామాయణం సత్యమైనదని, అసలు సత్యమే రామాయణమని నమ్మేందుకు గీటురాయి. అలా సత్యవాక్య పాలకుడైన రామచంద్రుడి ఆమోదముద్ర ఆ మహాకావ్యానికి లభించింది. రామాయణంలో కథానాయకుడు, సత్యస్వరూపుడు అయిన రామచంద్రుడి లీలావిశేషాలు తెలుసుకొన్నవారికి తమ జీవితాలలో సత్యాన్నే అనుసరించాలన్న సంకల్పం కనిపిస్తుంది. అందుకే రామాయణం నిత్యపారాయణ గ్రంథమైంది. రాముడు భగవంతుడి అవతారమే అయినా లోకానికంతటికీ ఆదర్శప్రాయుడైన ఒక మహాపురుషుడయ్యాడు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । ఏప్రిల్ । 17 । 2024
జనరల్ న్యూస్


# పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం

**ఆనాటి ఆనవాళ్లపై ప్రజల్లో నమ్మకం**

**భద్రాచలం, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లూ ఉన్నాయి. రాముడు సీతస మేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహ రించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాము ల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంఠరాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామ చంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు. తానీషా కూడా రాముడు గొప్పతనాన్ని గుర్తించి ఆనాటి నుంచి రామకళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపాడని చరిత్ర చెబుతోంది. ఆదే ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది. అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు.

## సకల ధర్మసారం రామాయణం

- **వేల ఏండ్లుగా చెక్కుచెదరని విశ్వాసం**

**భద్రాచలం, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

రామాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధ్యైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషుడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నారదుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసుకోమంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతాచరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శలే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి. అందుకే రామాయణాన్ని ధర్మశాస్త్రనిధి అని అంటారు. మానవ జీవితంలో ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను సాధించటం అవసరం. అయితే ఈ మూడిటికీ ధర్మమే మూలం. ధర్మబద్ధం కాని అర్థం, కామం అనే పురుషార్థాలు రెండూ అనర్థహేతువులవుతాయి. ధర్మానికి విరుద్ధంగా స్వార్థంతో రాజ్యరూపంలో అర్థాన్ని కట్టబెట్టాలని చూసిన కైక లోకనిందుకు గురైంది. అలాగే ధర్మాన్ని విడిచిపెట్టి కామంతో కళ్లు మూసుకుపోయిన రావణుడు అపకీర్తి పాలయ్యాడు. ధర్మబద్ధుడై రాజ్యాన్నే తృణప్రాయంగా విడిచిపెట్టిన శ్రీరాముడు లోకానికంతటికీ ఆరాధ్యుడయ్యాడు. అంతేకాక ధర్మాన్ని రక్షించినవాడిని ధర్మమే రక్షిస్తుందన్న సూక్తిని రుజువుచేశాడు. శ్రీరామచంద్రుడిలో ఇంకా ఎన్నెన్నో ధర్మాలు ఇమిడి ఉన్నాయి.

## వ్యవసాయరంగంపై ఆసక్తిని పెంచుకోవాలి

**కరీంనగర్, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా నేడు యువత పట్టణాల్లో ఉద్యోగాలు చేసేందుకే అధికంగా ఆసక్తిని చూపుతున్నారని కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అదే రీతిలో ఉన్నారని తెలిపారు. తరచూ వ్యవసాయ నైపుణ్యతపై శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సరైన అవగాహన లేక, సేద్యంలో పలురకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ యువతకు సేద్యంలో మెలకువలు, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి, మార్కెటింగ్, సేంద్రియ సేద్యం, తెగుళ్ల గుర్తింపుతో పాటు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్తవేత్తలు శిక్షణను ఇస్తారన్నారు. రైతుల ఆత్మహత్యలకు కారణాలను అన్వేషించాలని సూచించారు.

## అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన

**గుంటూరు, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ముస్తాఫా తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రం ఎటువంటి పరిస్థితుల్లో ఉందో ప్రజలకు వివరించి, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు జగన్ ఏవిధంగా కష్టపడుతున్నారో తెలియజేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో వైసిపి మరోమారు విజయం సాధిస్తుందని అన్నారు. ఇందుకోసం జగన్ సభలకు వస్తున్న జన ప్రభంజనమే నిదర్శనమని అన్నారు. జగన్‌కు వస్తున్న ఆదరణ అంతాఇంతా కాదన్నారు. పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాల కల్పన సాధ్యమవుతోందని, ఆ దిశగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

## రామరాజ్యం సుభిక్షంగా సాగింది

- **ధర్మాచారణలో రాముడే ముందున్నారు**
- **శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి**




**హైదరాబాద్, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీరామచంద్రుడిలోని ఆదర్శ గుణగణాలు నేటికి చెప్పుకుంటున్నా మంటే రామాయణం గొప్పతనం అది. వాల్మీకి తాను చూసిన రాముడి చరిత్రను కళ్లకు కట్టినట్లుగా రామయయంణం ద్వారా మనకు తెలియ చేశారు. రాముడు ధర్మాన్ని ఆచరించాడు కనుక రామాయణం అయ్యింది. రాముడు లాంటి రాజు, భర్త,సీతలాంటి బార్య అంటే ఇలా ఉండాలని కోరుకోవడం రామాయణ ఘనత మాత్రమేనని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. రామాయణంలో రాముడి గుణగణాలు ఆదినుంచి చివరదాకా మనకు కనిపిస్తూనే ఉంటాయి. వనవాసానికి వెళ్లిన అన్న రామచంద్రుడిని వెతుక్కుంటూ భరతుడు వచ్చినప్పుడు ఆ అన్నకు, తమ్ముడికి నడుమ జరిగిన కుశల ప్రశ్నలలోనే శ్రీరాముడి ఆదర్శ గుణగణాలన్నీ కనిపిస్తాయి. ఒక వ్యక్తి బిడ్డగా తల్లిదండ్రులకు, శిష్యుడిగా గురువుకు, పాలకుడిగా ప్రజలకు లేదా ఉద్యోగస్థుడిగా ఉన్నతాధికారులకు ఎలా సేవలు చేయాలి, తన కర్తవ్యాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయాలన్నీ ఈ సంభాషణలో కనిపిస్తాయని స్వామివారు అన్నారు. బిడ్డ తండ్రికి చక్కగా సేవలు చేయాలి. ఆ బిడ్డే రాజైతే అధిక శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారు చెప్పిన కర్తవ్యబోధలను ఆచరిస్తుండాలి. శాస్త్రవిధి తెలిసిన పురోహితుడితో ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ యజ్ఞయాగాలు, హోమాలు చేయాలో అక్కడ వాటన్నిటినీ చేయిస్తుండాలి. దేవతలను, తల్లిదండ్రులను, గురువులను, వృద్ధులను, పండితులను, వైద్యులను గౌరవిస్తుండాలి. కేవలం తానొక్కడే ఆలోచించడం కానీ, లేదా తన ఆలోచనను బహిరంగంగా చిన్నాపెద్దా అందరిముందు ఉంచటం కానీ చేయకూడదు. ఎందుకంటే కేవలం ఒక్కడే ఆలోచించి నిర్ణయం తీసుకొన్నా ఆ నిర్ణయం సరిగా ఉండకపోవచ్చు. కనిపించిన వారందరితోనూ తన మనసులోని మాటను చెప్పి అందరితోనూ ఆలోచన చేసినా ఆ విషయాలు అందరికీ తెలిసిపోయి రహస్యం అని లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందుకే ప్రతి వ్యక్తీ తెలివైన ఆంతరంగికులు కొద్దిమందితో మాత్రమే మంత్రాలోచన చేసి నిర్ణయాలు తీసుకొంటుండాలి. సకాలంలో చేసిన ప్రయత్నం కొద్దిపాటి శ్రమతోనే ఫలిస్తుంది. అందుకే నిర్ణయాలు చురుగ్గా తీసుకొంటుండాలి. ఉపాయం చేతకానీ, ఊహ చేతకానీ మంత్రులు చేసే ఆలోచనలు శత్రువులదాకా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తనకెంతటి అభిమానులైనా సరే మూర్ఖులను విడిచిపెట్టడమే మేలు. సమర్థులైన సేవకులను ఉత్తమమైన పనులకోసం, సామాన్యమైన సామర్థ్యం ఉన్నవారిని సామాన్యమైన పనులకోసం, అతితక్కువ సామర్థ్యం ఉన్నవారిని చిన్నచిన్న పనులకోసం ఉపయోగిస్తుండాలి. పాలకుడన్నవాడు సైన్యానికి తగినంత ఆహారాన్ని, ఎంత ఇవ్వాలో అంత జీతాన్ని ఎప్పటికప్పుడు ఇస్తుండాలి. జీతంకానీ, ఆహారంకానీ తగిన సమయంలో అందకపోతే సేవకులు పాలకుడి మీద కోపించి ఎదురుతిరుగుతారు. ఇక దాంతో ఎన్నెన్నో అనర్థాలు ముంచుకొస్తాయి. పాలకుడనేవాడు శత్రువుల విషయంలో తెలివిగా ప్రవర్తిస్తుండాలి. స్వదేశీయుడు, సమర్థుడు, కచ్చితంగా నిజం చెప్పేవాడు, సమయస్ఫూర్తి కలిగినవాడు అయిన పండితుడిని మాత్రమే దూతగా పెట్టుకోవాలి. శత్రువుల కదలికల విషయంలో ఎంతో మెలకువగా ఉండాలి. వ్యవసాయదారులు, గోసంరక్షణతో జీవితాన్ని గడిపేవారికి ఎప్పటికప్పుడు తగిన వసతులను కల్పిస్తూ రక్షణ ఇవ్వాలి. పాలకుడనేవాడు ధర్మమార్గంలో వెళుతూ ధర్మంగా ప్రజలను రక్షించాలి. అప్పుడే ప్రజలంతా ప్రభువుకు అనుకూలంగా ఉంటారు. ఇలాంటి పనులన్నీ భరతుడు చేస్తున్నాడా? లేదా? అని రాముడు కుశలప్రశ్నల నడుమ అడిగాడు. అంటే అలా ధర్మబద్ధంగా నడుచుకొనే పాలకుడు ప్రజల మెప్పు పొందితీరుతాడని అవగతమవుతుంది. ఇన్ని ధర్మవిశేషాలు, ఆదర్శ గుణాలు ఉన్నాయి కనుకనే రామచంద్రుడిని ఈనాటికీ అంతా ఆదర్శ ధర్మమూర్తి అని అంటున్నారు.

## రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల

**అయోధ్య, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. పెద్దపులులులాంటి క్రూరజంతువుల బాధలు, అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజసంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు.

## లాభదాయక పంటలపై ప్రోత్సాహం

**కడప, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలో ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతకు మంచి ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయాధికారులు అన్నారు. ఇదివరకు సాగు చేసే పంటలతో రైతు ఎలాంటి లాభ నష్టాలను చవి చూశారు, అందుకు కారణాలను కూడా సదరు ప్రణాళికలో ప్రధానంగా ప్రస్తావించాలని ఆదేశించారు. వరి, వేరుసెనగ, పత్తి, మినుము, సజ్జ, జొన్న, తదితర పంటలు జిల్లాలో సాగు చేస్తుంటారని అన్నారు. మట్టి నమూనాలు సేకరించి ప్రయోగ శాలలకు పంపాలని, పంపిన నమూనాలకు పరీక్షలు పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్‌లో వ్యవసాయాధి కారులు పొలం బాట పట్టాల్సి ఉంటుందన్నారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులు ఏ పంటలు సాగు చేస్తే నష్టపోకుండా ఉంటారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు సాగు చేయాలి, తదితర అంశాలతో వ్యవసాయాధి కారులు ప్రణాళిక తయారు చేసి జేడీ కార్యాలయానికి పంపాలన్నారు. ఆయా మండల వ్యవసాయాధి కారులు తమ ప్రాంతాల్లో ఏ పంటలు బాగా సాగు చేస్తారు, అక్కడ ఆ పంటలకు భూమి అనుకూల మైనదేనా? అనేది గమనించి ప్రణాళికలో పేర్కొనాలన్నారు.

## శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ చర్యలు

- **వాహనాల రాకపోకలపై నిషేధంతో సత్ఫలితాలు**

**శ్రీశైలం, ఏప్రిల్16(పీపుల్స్ మోటివేషన్):**

నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కవగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దూసుకుపోతున్న సంయుక్త మీనన్

**వరుసగా పలు చిత్రాల్లో ఆఫర్లు**

తెలుగులో వరసగా విజయాలు ఈమధ్యకాలంలో సాధించిన నటి ఎవరైనా వున్నారు అంటే ఆమె ఒక్క సంయుక్త మీనన్. అని చెప్పొచ్చు. మలయాళ భామ అయిన ఈమె తెలుగులో 'భీమ్లా నాయక్' తో ఆరంగేట్రం చేసిన దగ్గర నుండి వరసగా విజయాలు సాధించింది సంయుక్త. తరువాత 'బింబిసార' ఇంకో పెద్ద విజయం, ఆ తరువాత ఏకంగా తమిళ స్టార్ ధనుష్ పక్కన 'సర్' సినిమాలో చేసింది. ఇది తెలుగు, తమిళంలో విజయం సాధించింది. దీని తరువాత 'విరూపాక్ష' సినిమాలో చేసి ఆ సినిమాతో ఇంకో పెద్ద విజయం నమోదు చేసుకుంది సంయుక్త. ఇప్పుడు ఇంకో పెద్ద తెలుగు ప్రాజెక్ట్ 'స్వయంభు' చేస్తోంది, ఇందులో నిఖిల్ సిద్దార్థ కథానాయకుడు. ఈ సినిమా కోసమని సంయుక్త గుర్రం స్వారీ కూడా నేర్చుకుంది. 'స్వయంభు' అన్ని భాషల్లో విడుదల చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇదిలా ఉంటే ఇంకో తెలుగు సినిమా శర్వానంద్ పక్కన కూడా ఇంకో ప్రాజెక్ట్ చేస్తోంది. ఇలా మంచి ప్రాజెక్టులతో వరసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న సంయుక్తకి ఇప్పుడు ఇంకో పెద్ద ఆఫర్ వచ్చిందని సమాచారం. అది దక్షిణాదిలో కాదు, ఏకంగా బాలీవుడ్ నుండి వచ్చిందని సమాచారం. హిందీలో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ కోసం సంయుక్త ని ఎంపిక చేసారని ఒక టాక్ నడుస్తోంది. ఇందులో ఆమె పాత్ర చాలా బాగుంటుంది అని, అందుకనే ఆమెని ముంబై పిలిపించారని, ఆమె ఈ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళ్లిందని తెలుస్తోంది. విమానాశ్రయంలో సంయుక్త వెళుతున్న ఫోటోస్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. కేవలం ఆ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళుతోందని, త్వరలోనే ఆ సినిమా వివరాలు సంయుక్త ప్రకటించ వచ్చని తెలుస్తోంది. ఈ హిందీ సినిమా ఖరారైతే ఇటు దక్షిణాదిలో కొనసాగిస్తున్న విజయపరంపరని ఇప్పుడు అటు హిందీలో కూడా సంయుక్త కొనసాగిస్తుందని చెపుతున్నారు.



# కన్నప్పలో హిందీ స్టార్ అక్షయ్ ఎంట్రీ

- **శివుడి పాత్రధాని అతడేనంటూ ప్రచారం**

కథానాయకుడు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రానున్న చిత్రం 'కన్నప్ప'.. స్టార్ ప్లస్‌లో 'మహాభారత' సిరీస్‌ని తెరకెక్కించిన ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో వివిధ భాషలకి చెందిన పలువురు అగ్ర నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో స్టార్ హీరోను చిత్రబృందం రంగంలోకి దింపింది. అక్షయ్ కుమార్ దీనిలో భాగం కానున్నారని తెలుపుతూ ఓ వీడియో విడుదల చేసింది. సూపర్ స్టార్ అక్షయ్ కుమార్‌ను తెలుగు చిత్ర పరిశ్రమలోకి స్వాగతం పలుకుతున్నందుకు ఆనందంగా ఉంది. ఆయన భాగం కావడంతో కన్నప్ప మరింత ఉత్కంఠ భరితంగా మారింది. మాకు థ్రిల్‌గా ఉంది. మర్చిపోలేని సాహసానికి సిద్ధంగా ఉండండి అని పేర్కొంది. గతంలో 1993లో ఓ కన్నడ సినిమాలో అక్షయ్ కనిపించారు. ఆ తర్వాత 2018లో రజనీ హీరోగా తెరకెక్కిన రోబో2.0లో తమిళ పరిశ్రమకి పరిచమయ్యారు. ఇప్పుడు ఈ మూవీతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టనున్నారు. ఇటీవల 'ఓమైగాడ్2'లో అక్షయ్ శివుడిగా కనిపించి మెప్పించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప'లోనూ ఆయన అదే పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొన్నటి వరకు శివుడి పాత్రలో ప్రభాస్ కనిపించనున్నట్లు టాక్ వినిపించింది. ఇప్పుడు అక్షయ్ ఎంట్రీ ఇవ్వడంతో మలుపు తిరిగింది. ఈ చిత్రంలో అగ్ర కథానాయకులు మోహన్ బాబు, మోహన్ లాల్, శివరాజకుమార్, శరత్ కుమార్ భాగమయ్యారు. విష్ణు టైటిల్ రోల్ పోషిస్తుండగా.. ప్రభాస్, నయనతారలు కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భరతనాట్యంలో నిష్ణాతురాలైన ప్రీతి కథానాయికగా కనిపించనున్నారు. పోరాట ఘట్టాలతోపాటు, నృత్య నైపుణ్యంతో ప్రేక్షకులకు కనువిందు చేసే పాత్రలో ఆమె కనిపిస్తుందని దర్శకుడు చెప్పారు.



# వరుస సినిమాలతో విక్రమ్ బిజీ




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు విక్రమ్ . ఈ విలక్షణ నటుడు ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే తంగలాన్ ధ్రువ నక్షత్రం సినిమాల్లో నటిస్తున్న విక్రమ్.. ఈ రెండు సినిమాలు సెట్స్‌పై ఉండగానే మరో సినిమాకు కూడా పచ్చజెండా ఊపేశాడని తెలిసిందే. ఈ చిత్రానికి చిన్నా ఫేం ఎస్‌యూ అరుణ్‌కుమార్ అరతాజీజీని 62 దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా ఏప్రిల్ 17న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా వరుస అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయి. తాజా టాక్ ప్రకారం చియాన్ 62కు సంబంధించి ఓ మాస్ ప్రోమో వీడియోను ఇటీవలే షూట్ చేశారట. రేపు ప్రోమో వీడియో/టైటిల్ ప్రకటన ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తంగలాన్ పోస్టర్‌తోపాటు రిలీజ్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని తెలుస్తోంది. మరి ఈ క్రేజీ అప్‌డేట్స్ పై క్లారిటీ రావాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే. 62లో కోలీవుడ్ నటి దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన లుక్ ఒకటి ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. చియాన్ 62లో పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పా రంజిత్ దర్శకత్వంలో అడ్వెంచరస్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ కలిగించడమే కాకుండా అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు. విక్రమ్ మరోవైపు గౌతమ్ వాసు దేవ్ మీనన్ డైరెక్షన్‌లో ధ్రువ నక్షత్రం: యుద్ధ కాండంలో నటిస్తున్నాడు. ఈ మూవీలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

# ఎన్నికల తరవాత అఖండ-2

## దర్శకుడు బోయపాటి వెల్లడి

బాలకృష్ణ బోయపాటి శ్రీనుకాంబినేషన్ కు ఉన్న క్రేజ్ వేరు. వీరిద్దరి కలయికలో వచ్చిన మాస్ మసాలా కంటెంట్ 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. ఆ కాంబోలో సినిమా అంటే బాలయ్య అభిమానులకు పెద్ద పండగే! 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బి÷-గగెస్ట్ హిట్ జాబితాలో చేరింది. ఇప్పడు వీరిద్దరి నెక్ట్స్ ప్రాజెక్ట్ మీద ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 'అఖండ-2' కూడా ఉంటుందని బోయపాటి చెప్పారు. తాజాగా ఈ చిత్రంపై ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ఎన్నికల హడావిడి నడుస్తోంది. ఇవి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని అన్నారు. ఈ చిత్రం స్క్రిప్ట్ వర్క్ మొదలైనట్లు బోయపాటి సన్నిహితుల ద్వారా సమాచారం. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చూస్తున్నారు. శరవేగంగా దీని షూటింగ్ జరుగుతోంది. ఇటీవల ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేయగా సూపర్ టాక్ వచ్చింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నారు.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com